



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 22 మే 2022




# లక్షల కోట్లు దేశం దాటించగలరు

# జనాలకు మాత్రం మేలు చేయరు



* దేశంలో ఎక్కడికి వెళ్లినా ఆంధ్రప్రదేశ్ అప్పులపైనే చర్చ
* 151 సీట్లు కట్టబెట్టినా సుపరిపాలన లేదు
* కోడి కత్తి కేసు... వివేకానందరెడ్డి హత్య కేసులు ఎందుకు తేల్చరు?
* ఆ కేసుల్లో అలసత్వమే నేరగాళ్లకు ధైర్యమిచ్చింది
* అందుకే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చవద్దన్నా
* రాష్ట్రంలో పరిస్థితులన్నీ ఢిల్లీ పెద్దలకు తెలుసు
* నా విధానాలకు మద్దతు ఇవ్వడం... ఇవ్వకపోవడం బీజేపీ ఇష్టం
* ఎన్నికల్లో పొత్తులపై ఇప్పటి వరకు ఎలాంటి ఆలోచనా చేయలేదు
* మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: లక్షల కోట్లు దేశాలు దాటించే తెలివితేటలు ఉంటాయి.. అదే లక్ష కోట్లు వెచ్చించి జనాలకు మేలు చేసే అంశం మీద మాత్రం శ్రద్ధ పెట్టరని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అభిప్రాయపడ్డారు. ప్రజలు కూడా ఈ అవినీతి అక్రమాలను ప్రశ్నించలేకపోతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో పొత్తుల అంశంపై ఇప్పటి వరకు ఎలాంటి ఆలోచనా చేయలేదని, ప్రస్తుతం భారతీయ జనతా పార్టీతో మాత్రమే కలసి నడుస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం మాత్రమే వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని భావిస్తున్నట్టు తెలిపారు. శుక్రవారం రాత్రి మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా మిత్రులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలతోపాటు పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలు పాత్రికేయులతో పంచుకున్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ..”దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి పైనే చర్చ నడుస్తోంది. ఇప్పటికే రాష్ట్రాన్ని అప్పు పుట్టని పరిస్థితికి తీసుకువెళ్లారు. ఢిల్లీ పెద్దల్లో కూడా ఇదే అభిప్రాయం ఉంది. అందుకే ఆంధ్రప్రదేశ్ ని శ్రీలంకతో పోలుస్తూ జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఆ అంశాలను చూసే నేను ట్వీట్ చేశాను. ప్రజలు నమ్మి 151 సీట్లు కట్టబెడితే రాష్ట్రంలో సుపరిపాలన అనేది మచ్చుకైనా కనబడుతుందా? బలం ఉంది కదా ఏం చేసినా చెల్లిపోతుంది అంటే ఎలా కుదురుతుంది. వైసీపీ విధానాల వల్లే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని వ్యాఖ్యలు చేశారు. శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనబడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ ఉండాలి. ఒక సమస్య వచ్చినప్పుడు తెలంగాణలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలను కూర్చోబెట్టి మాట్లాడడం కుదురుతుంది. నల్లమల యురేనియం తవ్వకాలను అడ్డుకునే విషయంలో అది సాధ్యపడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆ పరిస్థితులు లేవు. నా విధానాలకు మద్దతు ఇవ్వడం, ఇవ్వకపోవడం అనేది బీజేపీ ఇష్టం. నా అభిప్రాయాలు మాత్రం స్పష్టంగా బీజేపీ పెద్దలకు వివరిస్తాను. రాష్ట్రంలో క్షీణించిన ఆర్థిక పరిస్థితి గురించి, శాంతి భద్రతలు, అస్తవ్యవస్థ పరిపాలన, తదితర అధ్వాన్న పరిస్థితుల్ని బీజేపీ నేతలకు తెలియచెప్పాను. బీజేపీ విధానాలు ఎలా ఉన్నా నా నిర్ణయంపై వారి స్పందన సానుకూలంగానే ఉంటుందన్న నమ్మకం ఉంది. నేను మోడి గారితో, జాతీయ స్థాయి నాయకులతో బాగా కనెక్ట్ అవుతా. వారితో నేను మాట్లాడే అంశాలు కూడా జాతీయ స్థాయిలోనే ఉంటాయి. రాష్ట్రంలోనూ బీజేపీతో కలిసే పని చేస్తున్నాం. ఇరు పార్టీల మధ్య పొత్తు ఏర్పడిన తర్వాత వెంటనే ఢిల్లీ ఎన్నికలు, తర్వాత కరోనా, మిగిలిన రాష్ట్రాల ఎన్నికలు ఇలా షెడ్యూల్ కుదరకపోవడం వల్ల కొన్ని సమావేశాలు జరగలేదు. చిన్నపాటి ప్రణాళికా బద్దమైన లోపాలు ఉన్నా కూర్చుని మాట్లాడుకుంటే పరిస్థితులు సర్దుకుంటాయి. నేను ఏదైనా విశాల దృక్పదంతో ఆలోచిస్తా. బీజేపీకి జాతీయ స్థాయిలో మంచి బలం ఉంది.

**★ రాజధాని రైతుల విషయంలో బీజేపీ సానుకూలం**

రాజధాని విషయంలో బీజేపీ అధిష్టానంతో మాట్లాడినప్పుడు రైతులకు అండగా నిలిచారు. స్టీల్ ప్లాంట్ అంశం మీద కూడా మా వాదన బలంగా వినిపించాం. రాష్ట్రంలో ఉన్న అనేక సమస్యలు, అధ్వాన్న పరిస్థితి కేంద్ర పెద్దలకు కూడా తెలుసు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల మీద కేంద్రం జోక్యం చేసుకోదని వారు అంటున్నారు. విద్యుత్ కొనుగోళ్లు, తదితర అంశాలు కూడా కేంద్ర పెద్దలకు వివరించా, బీజేపీ, జనసేన సమావేశాల్లో కూడా వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చ జరిగింది.

**★ కియా వ్యవహారంతో పెట్టుబడిదారుల్లో అభద్రత**

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే విదేశీ సంస్థలు ఇక్కడ ఉన్న పరిస్థితుల మీద అధ్యయనం చేస్తాయి. ఏ రాష్ట్రం పెట్టుబడులు పెట్టడానికి సురక్షితమో చూసుకుంటాయి. ప్రత్యేకమైన ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీలతో అన్ని విషయాల మీద సమగ్రంగా విచారించి ఆ రిపోర్టుల తర్వాత పెట్టుబడులు పెడతారు. ముఖ్యంగా పరిశ్రమల ఏర్పాటులో రాజకీయ ప్రమేయం ఉండరాదు. ఎన్ని పర్యటనలు చేసినా ఆ సంస్థలకు నమ్మకం కలిగించలేనప్పుడు ఉపయోగం ఉండదు. కియా వ్యవహారంతో రాష్ట్రం ఇన్వెస్టిమెంట్ ఫ్రెండ్లీ కాదు అన్న భావన వచ్చేసింది. పెట్టుబడిదారుల్లో అభద్రత వచ్చింది. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వ్యక్తిగా రాష్ట్రానికి పెట్టుబడులు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. అయితే పెట్టుబడులు పేపర్ల మీద సంతకాలకే పరిమితం కాకూడదని కోరుకుంటున్నా. ఆ సంతకాలు కార్యరూపం దాల్చినప్పుడు పరిశ్రమలను స్వాగతిస్తా. విశాఖ స్టీల్ ప్లాంట్ అంశాన్ని ఇప్పటికే బీజేపీ పెద్దలకు వివరించాను. ఆంధ్రప్రదేశ్ ప్రజల పట్ల కేంద్రానికి బాధ్యత ఉంది. నేను చెప్పిన అంశాలను బీజేపీ అధిష్టానం విశ్వసిస్తుందని నమ్ముతున్నాను.

**★ రాష్ట్ర అభివృద్ధి కోసం ఆలోచించారా?**

రానున్న ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశం మీద మాకు స్పష్టత ఉంది. జనసేన, బీజేపీ కలసే జనాల్లోకి వెళ్తాం. పొత్తుల అంశం గురించి నన్ను చాలా మంది అడుగుతున్నారు. నేను ఎప్పుడు ఏం మాట్లాడినా రాష్ట్ర ప్రయోజనాలకు లోబడి మాత్రమే ఆలోచించి మాట్లాడుతాను. రూట్ మ్యాప్ అనే మాట కూడా ఇరు పార్టీల పొత్తు ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశం మీద మాత్రమే ఉంటుంది. అయితే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మేము సిద్ధంగా ఉన్నాం. రాష్ట్ర విభజన వల్ల ఆంధ్రప్రదేశ్ కి తీవ్ర అన్యాయం జరిగింది. సగటు వ్యక్తిగా విభజన ఇబ్బంది కలిగించడం, నాయకుల తప్పుడు విధానాలకు వ్యతిరేకంగానే జనసేన పార్టీ స్థాపించా. ఇక్కడ నాయకులు ఎవ్వరూ హక్కుల గురించి, హామీల గురించి మాట్లాడరు. వ్యక్తిగత ప్రయోజనాలు ఆశించకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం మాట్లాడరా? ఆ దిశగా ఆలోచన చేశారా? ఆంధ్రప్రదేశ్ లో 175 మంది ఎమ్మెల్యేలు, 25 మంది ఎంపీలు, రాజ్యసభ సభ్యులు ఉన్నా ఇలా జరగడం బాధ కలిగించింది. అలాంటి సమయంలో నేను బాధితుల గొంతుకు అవ్వాలనుకున్నా. ఉదయం హైదరాబాద్ లో ఓ ఆడపడుచు మాటలు నాకు ఆవేదన కలిగించాయి. కరోనా కారణంగా రెండు సంవత్సరాలు వయసు పెరిగి ఉద్యోగాలు రాని పరిస్థితుల్లో జీవితాలు చిందరవందరయ్యాయి. అలాంటి పరిస్థితులపై చర్చ జరగాలి.

**★ కౌలు రైతుల కోసం ప్రత్యేక విధానం**

రాష్ట్ర ప్రభుత్వ విధానాలు చివరికి జనసేన పార్టీ చేస్తున్న సాయాన్ని కూడా విమర్శించే స్థాయికి వెళ్లారు. మీరు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఎందుకు ఇవ్వరు. కౌలు రైతు భరోసా యాత్రలో వారి కుటుంబాలను పరామర్శించినప్పు డు కష్టాలు చూసి బాధ కలిగింది. ఎక్కడికి వెళ్లినా కౌలు రైతుల కన్నీరు నన్ను కలచి వేశాయి. నావంతు బాధ్యతగా భావించి వారికి సాయం అందిస్తున్నా. భూమి ఉన్న యజమానికి ఇబ్బంది కలగకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. కౌలు రైతుల గురించి ప్రత్యేకమైన ఆలోచనా విధానం ఉండాలి. జనసేన ఆ కోణంలో ఆలోచన చేస్తుంది. భారత దేశం మొత్తం అది అమలు చేయాల్సిన అవసరం ఉంది.

కొనసాగింపు 2వ పేజీలో...

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 22 మే 2022





### ★ వైసీపీ చెప్పేదొకటి చేసేదొకటి

రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే పథకాలు చాలా వరకు నిలిపివేశారు. సీపీఎస్ వ్యవహారంలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పింది. లక్ష కోట్లు దేశం దాటించే తెలివితేటలు ఉన్నవారు సీపీఎస్ రద్దు చేయలేరా? వాస్తవంగా సీపీఎస్ రద్దుకు చర్చల ద్వారా పరిష్కారం దొరుకుతుంది. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పాం. ఒక మాట చెబితే అది శాసనంగా భావించాలి. వైసీపీ నాయకులు మాత్రం చెప్పేది ఒకటి చేసేది ఒకటిగా ఉంటుంది. సమస్య మీద చర్చించినప్పుడు ఖచ్చితంగా దానికి బలమైన పరిష్కారం దొరుకుతుంది. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మాట తప్పిన రాజకీయ నాయకుల్ని బాధ్యుల్ని చేసినప్పుడే అది సాధ్య పడుతుంది. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో జవాబుదారితనం కొరవడింది. నాతో సహా ఎవరు ఇచ్చిన హామీ నెరవేర్చ కున్నాచర్యలు ఉండాలి. సీపీఎస్ రద్దు టెక్నికల్ గా కాదు అని ఎలా చెబుతారు. రాజస్థాన్, చత్తీస్ గఢ్ లాంటి రాష్ట్రాలు ఇప్పటికే రద్దు చేశాయి. రాష్ట్రం సమస్యల పుట్టగా మారింది. ఈ రోజు ఒక సమస్య మీద మాట్లాడితే.. రేపటికి మరో కొత్త సమస్య ప్రత్యక్షం అవుతుంది. మద్య నిషేధం హామీ ఇచ్చారు ఇప్పుడు అమ్ముతున్నారు. రాష్ట్ర విభజన దగ్గర నుంచి రాజకీయ నాయకులు వ్యక్తిగత లాభం కోసం మాత్రమే పని చేస్తున్నారు. విభజన దగ్గర నుంచి నాయకుల విధానాలకు ప్రజలు విసిగిపోయారు. ఈ విషయంలో ఎవరి లెక్కలు వారివి. ఎలాంటి నిర్ణయం తీసుకున్నా దాని వల్ల ప్రజలు బాగుపడతారా లేదా అన్నదే ఆలోచించాలి. సీనియర్ నాయకులు, మేధావులు అందరూ కూర్చుని రాష్ట్రం లో పరిసితి చర్చించాలి. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిసితుల దృష్ట్యా వైసీపీకి ఓటు వేయడం ఎంత వరకు కరక్టు అనే విషయం ప్రతి ఒక్కరు ఆలోచించాలి. నేను చేసిన ఐదు పదాల మాట వైసీపీ వ్యతిరేక ఓటు చీల్చరాదు అన్న వ్యాఖ్యకు వైసీపీ వాళ్లు ఎందుకు ఉలిక్కి పడుతున్నారు. భయం లేదనుకుంటే నా వ్యాఖ్యలు వదిలేయవచ్చు కదా.

### ★ బ్యూరోక్రాట్స్ కి వాయిస్ లేదు... చాయిస్ లేదు

ఆంధ్రప్రదేశ్ కి కేంద్రం డబ్బులు ఇస్తున్నట్టు వైసీపీ వాళ్లు ప్రచారం చేసుకుంటున్నారు. ఈ వ్యవహారంలో ఆర్ధిక పరమైన అంశాల్లో బ్యూరోక్రాట్స్ నలిగిపోతున్నారు. రాష్ట్రంలో పరిస్థితులు అధికారులకు వాయిస్ లేదు.. చాయిస్ లేదు అన్న చందంగా ఉన్నాయి. సినిమా టిక్కెట్ల అంశాన్ని కూడా ప్రజలు పెద్ద సీరియస్ గా పట్టించుకోలేదు. కోడి కత్తి విషయంలో నడిచిన డ్రామా అందరినీ ఆశ్చర్య పరిచింది. ఆ కేసులో నిందితుడికి ఏదో పదవి ఇచ్చారని కూడా ఈ మధ్య ప్రచారం జరిగింది. శ్రీ వివేకానందరెడ్డి హత్య కేసు విషయాన్ని కూడా ఎన్నో మలుపులు తిప్పారు. ఈ రెండు కేసుల్లో దోషుల్ని మీరు అధికారంలోకి వచ్చాక ఎందుకు శిక్షించలేకపోయారు. కోడి కత్తి, శ్రీ వివేకానందరెడ్డి హత్య కేసులను మీరు బాధ్యతగా తీసుకోవాలి. అలసత్వంగా ఉండటం నేరగాళ్లకు ధైర్యం ఇస్తోంది. లా అండ్ ఆర్డర్ బలంగా లేకపోతే క్రిమినల్స్ రెచ్చిపోతారు. క్రిమినల్స్ ను పట్టుకోకపోతే మీరే చేసుకున్నారని ప్రజలు నిర్ధారించుకుంటారు.

### ★ ఆ నాలుగు పదాలతో ఎందుకంత కంగారు

రాష్ట్రం బలంగా ఉంటే జనసేన పార్టీ బలంగా ఉంటుంది. జనసేన పార్టీలో చేరేందుకు చాలా మంది ఆసక్తిగా ఉన్నారు. రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా ఒక నిర్ణయం తీసుకుంటా. నేను ఎక్కడి నుంచి పోటీ చేసినా ఓడిస్తామన్న వైసీపీ ఛాలెంజ్ ని స్వీకరిస్తున్నా. ఇప్పటి వరకు ఎక్కడి నుంచి పోటీ చేయాలి అనే అంశం మీద నిర్ణయం తీసుకోలేదు. విమర్శలు చేసిన మంత్రులు ఇప్పుడు ఏమయ్యారు. బండ్లు ఓడలు, ఓడలు బండ్లు అవుతాయి. ప్రజలకు సేవ చేయడం కన్నా నన్ను తిట్టడం మీదే కొంత మంది ఎక్కువ దృష్టి పెడుతున్నారు. దానికి ప్రజలే సమాధానం చెబుతారు. రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర ఉంటుంది. అది ప్రజల హృదయాలకు దగ్గరయ్యే విధంగా చేస్తాను. ఎప్పుడు యాత్ర చేయాలన్న అంశం మీద నాకు స్పష్టత ఉంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వను అనే నాలుగు పదాలతో కూడిన వ్యాఖ్య చేయగానే వైసీపీ నాయకులు ఎందుకు ఉలిక్కి పడుతున్నారు. ఎందుకు కంగారు పడుతున్నారు.
తెలంగాణలో కూడా జనసేన పార్టీకి మంచి ఆదరణ ఉంది. అక్కడ 30 సీట్ల వరకు పోటీ చేసే సత్తా ఉంది. 15 స్థానాల్లో విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది. రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ప్రశ్నించే మార్పు ప్రజల్లోనూ రావాలి" అన్నారు.

## చీకట్లో చిరుదివ్వె.....!

శతఘ్ని న్యూస్: ఆంధ్రా దుస్థితికి అద్దం పట్టే ఘటన ఇది. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయం ఇందుకు వేదికైంది. జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ తెలంగాణ పర్యటన ముగించుకొని శుక్రవారం రాత్రి ఇక్కడకు చేరుకున్నారు. విలేకరులతో ఇష్టాగోష్టి జరుగుతుండగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. వెంటనే అక్కడున్న వారంతా సెల్ ఫోన్లకు పని చెప్పారు. మొబైల్ లైట్ల వెలుగులో కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో కష్టాలను కళ్లకు కట్టాయి. 'ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఇదీ....అంధకార ఆంధ్రప్రదేశ్ ' అంటూ వ్యాఖ్యానించారు. జనరేటర్ల సాయంతో కొద్ది సేపటికి లైట్లు వెలిగాయి. 20 నిమిషాల తరువాత కరెంటు వచ్చింది.





## జనసేనాని పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: వంగ లక్ష్మణ్ గౌడ్

★జనసేనాని పర్యటనకు వెంటే వుండి కార్యక్రమాన్ని ముందుకు నడిపించిన నా తమ్ముళ్లు జనసైనికులకు,, విరమహిళలు అక్క చెల్లెమ్మలకు ధన్యవాదాలు – వంగ లక్ష్మణ్ గౌడ్

శతఘ్ని న్యూస్: శుక్రవారం జరిగిన జనసేనాని పవన్ కళ్యాణ్ గారి పర్యటనను విజయవంతం చేసిన జనసేన తెలంగాణ రాష్ట్ర పెద్దలకు, జనసేన పార్టీ శ్రేణులకు, నా తమ్ముళ్లు జనసైనికులకు.. విరమహిళలు అక్క చెల్లెమ్మలకు.. అడుగడుగునా పవన్ కళ్యాణ్ గారికి జన నిరాజనాలతో ఘనంగా స్వాగతం పలికిన ప్రజలందరికీ జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్.. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 22 మే 2022







## అగ్నిప్రమాద బాధితులను ఆదుకున్న గెడ్డం ఆకాష్

శతఘ్ని న్యూస్: రాయవరం మండలం, గోకులపాడు గ్రామంలో ప్రమాదవశాత్తు పూరిల్లు అగ్నికి పూర్తిగా దగ్ధమైనవి.. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి తనయుడు నేషనల్ రైఫైల్ గెడ్డం ఆకాష్ ఆ అగ్నిప్రమాద బాధితుల కుటుంబాలకు నెల రోజులకి సరిపడ బియ్యం, నిత్యావసర సరుకులతో పాటుగా 5000 రూ. నగదు సహాయం చేశారు.



## జనసైనికులకు “లీగల్ సెల్” రక్షణ గోడ వంటిది: తమ్మిరెడ్డి శివశంకర్



శతఘ్ని న్యూస్: విజయనగరం: జనసేన పార్టీ లీగల్ సెల్ విజయనగరం విభాగం సమావేశం శనివారం ఉదయం స్థానిక ఆర్.టి.సి కాంప్లెక్స్ వద్దనున్న జి.ఎస్.ఆర్ హోటల్లో జనసేన పార్టీ విజయనగరం లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు డోల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా ప్రముఖ న్యాయవాది, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్, రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్, లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను ఎండగట్టే ఏ వ్యక్తినైన అణిచివేసేలా ప్రయత్నాలు చేస్తున్న వైస్సార్సీపీ ప్రభుత్వ అరాచకాల నుంచి జనసేన పార్టీ కార్యకర్తలను, నాయకులను కాపాడేందుకే జనసేన లీగల్ సెల్ విభాగాన్ని అధినేత పవన్ కళ్యాణ్ రూపొందించారని, జనసైనికులకు లీగల్ సెల్ అనేది ఓ రక్షణ గోడ వంటిది అని శివశంకర్ తెలియజేశారు. రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను జనసేన పార్టీ ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే



వుంటుందని.. వారి పట్ల పోలీసులతో దాడులు చేయించే అధికార పక్షం నుంచి కాపాడేందుకు ఈ లీగల్ సెల్ విభాగం పని చేస్తుందని ఆయన అన్నారు. అందులో భాగంగానే విజయనగరంలో సమావేశం ఏర్పాటు చేసి జనసేన లీగల్ సెల్ విభాగ ప్రత్యేకతలు, వారు చేసే పనుల గురించి జనసేన కార్యకర్తలకు, వీరమహిళలకు అవగాహన కల్పించామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జి.కేశవరావు,శ్రీకాకుళం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు ఫాల్గుణ రావు, రేగు మహేష్, జి.మన్ను, జి. విద్యాసాగర్, టి. సీతాపతి, విశాఖపట్నం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షురాలు రేవతి, జి.ఎన్.కళావతి, డి. తవిటి నాయుడు, సతీష్ బాబు,జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, మర్రాపు సురేష్, జమ్ము ఆదినారాయణ, వబ్బిన సన్యాసి నాయుడు, సుంకరి అప్పారావు,రేగిడి లక్ష్మణ్ రావు,బూర్లి విజయ్ శంకర్,గొర్రపల్లి రవి, వంక నరసింగరావు, దంతులూరి రామచంద్ర రాజు, మిడతాన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## డొక్కా సీతమ్మ చలివేంద్ర కార్యక్రమంలో..
## పాల్గొన్న రాజోలు వైస్ ఎంపీపీ

శతఘ్ని న్యూస్: పాలకొల్లు నియోజకవర్గం, చించినాడ గ్రామంలో గత 37 రోజుల నుంచి జనసేన పార్టీ నాయకులు రేపూరి శ్రీనివాస్, రేపూరి రాంబాబు, రేపూరి బాలకృష్ణ, మరియు చించినాడ జనసైనికుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ చలివేంద్ర కార్యక్రమంలో.. శనివారం రాజోలు నియోజకవర్గం వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు, రాజోలు జనసైనికులు కోన సాయి, రుద్ర సూరిబాబు, తోట దుర్గాప్రసాద్, రుద్ర బాబ్జి, సాధనాల శ్రీను, సాధనాల సూరిబాబు, కాజా చందు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## చిట్వేలిలో జనసేన మండల స్థాయి సమావేశం

శతఘ్ని న్యూస్: చిట్వేలి: జనసేన పార్టీని బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం చిట్వేలి పట్టణంలో జనసేన పార్టీ నాయకులను, కార్యకర్తలను జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రామ్స్ కమిటీ జనరల్ సెక్రటరీ మరియు చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు భవాని కుమార్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మరియు చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు చలపతి కలిసి చిట్వేలి మండలంలో పార్టీ బలోపేతం పై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్వరలోనే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి కడప జిల్లా పర్యటన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి జనసేన నాయుకులు మాదాసు నరసింహ, మాదాసు శివ, కంచర్ల సుధీర్ రెడ్డి, పగడాల శివ శంకర్, సువారపు హరి మరియు తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్ కు గురైన వ్యక్తిని పరామర్శించిన కాంతి శ్రీ


శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల నియోజకవర్గం, రణస్థలం మండలం, ఎన్.జి.ఆర్ పురం పంచాయతి, ఎన్.జి.ఆర్ గ్రామానికి చెందిన జనసేన పార్టీకి చెందిన మైలపల్లి లక్ష్మీ ప్రమాదవశాత్తు మే నెల 15న యాక్సిడెంట్ కు గురవ్వడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎచ్చెర్ల జనసేన నాయకురాలు కాంతి శ్రీ.. మైలపల్లి లక్ష్మీ ని పరామర్శించి.. మీకు జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మోరు, యర్రయ్య, సతీష్, దుర్గారావు, నాని, బాబాజీ, వేణు, శంకర్రావు, జనసైనికులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 22 మే 2022


## రైతులు పండించిన బి.పి.టి ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేయాలి: అవనిగడ్డ జనసేన

శతఘ్ని న్యూస్: అవనిగడ్డ: అవనిగడ్డ నియోజకవర్గంలోని రైతులు, కౌలు రైతులు పండించిన ఖరీఫ్ పంటకు సంబంధించిన బి.పి.టి వరి ధాన్యంను ప్రస్తుతం పంట నూర్పిడి చేసుకుని.. ధాన్యంను అమ్ముటకు ప్రయత్నించుచుండగా ప్రభుత్వం కొనుగోలు చేయని కారణంగా.. ప్రైవేట్ వ్యాపారస్తులు తక్కువ రేటుకు కొనుగోలు చేయడంతో రైతులు నష్టపోతున్నారు.

గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన విధంగానే ప్రస్తుతం కూడా రైతులు, కౌలు రైతులు పండించిన బి.పి.టి వరి ధాన్యంను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని శనివారం అవనిగడ్డ మండల జనసేన పార్టీ తరపున స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు వినతిపత్రం సమర్పించడం జరిగింది.


అదే విధంగా ఈ విషయం గురించి సోమవారం నాడు స్పందనలో కలెక్టర్ కార్యాలయంలో కూడా వినతిపత్రం సమర్పించడం జరిగింది.


ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, చన్నగిరి సత్యన్నారాయణ, ఎంపీటీసీ వసంత్, ఎంపీటీసీ భాను, అశ్వారావుపాలెం ఉపసర్పంచ్ యక్కతి నాగరాజు, రాజనాల వీరబాబు, మండలి శివ, బొప్పన పృథ్వి, బచ్చు శ్రీహరి, బచ్చు రఘునాథ్, తుంగల వేణు, తుంగల నరేష్, కోసూరు అవినాష్, నరేష్ కమతం, బాలు (పవన్ భక్తుడు), గుగ్గిలం అనిల్, అప్పకట్ల భాస్కర్, పప్పుశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## క్రైస్తవ ప్రార్ధనలలో పాల్గొని.. ఆశీస్సులు తీసుకున్న మాకినిడి

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజవర్గం, యు కొత్తపల్లి మండలం, ఉప్పాడ గ్రామంలో క్రీస్తు సువార్త సహవాస ప్రార్ధన మందిరం చర్చ్ లో జరిగిన మీటింగ్ లో నాయకులు, జనసైనికుల ఆహ్వానం మేరకు పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీమతి మాకినిడి శేషుకుమారి పాల్గొని.. ఏసుప్రభు ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి మాకినిడి శేషుకుమారి, మరియు జనసేన మండల అధ్యక్షులు పట్టా శివ, అమరాది వల్లి రామకృష్ణ, అమినాబాద్, ఉప్పాడ జనసైనికులు వంకా కొండబాబు, దొడ్డి దుర్గాప్రసాద్, మెరుగు ఇజ్రాయిల్, సూరడా శ్రీను, మైలపల్లి రాజు, చింతకాయల జగన్నాధం, సోదే రాంబాబు, బడే మసేను, సోదే సత్తిబాబు, మైలపల్లి రవి, బొందు చిరంజీవి, కాట్లబ్బాయి, శివ రెడ్డి, బొందు బండియ్య, బొందు చిన్న, బొందు రమేష్, కోడా సిమోన్, వంకా ఆనంద్, మైలపల్లి యోహాను, మడత కొలత, మేడిపల్లి రాజు, కసిరెడ్డి నాగేశ్వరరావు, జనసైనికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## జనసైనికుడి వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాకినీడి

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజికవర్గం, పిఠాపురం మండలం, కుమారపురం గ్రామంలో.. పిఠాపురం నియోజికవర్గ జనసేన పార్టీ ఇంచార్జి శ్రీమతి మాకినీడి శేషుకుమారి జనసైనికులు కుసనం వారి వివాహం ఆహ్వానం మేరకు వివాహ మహోత్సవంలో పాల్గొని.. జనసైనికుడు కుసనం గణేష్ ని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. జనసేన పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు అమరాది వల్లి రామకృష్ణ, గోపు సురేష్, తాటికాయల ప్రసాద్, వాసంశెట్టి రాజు, జి. రాజా, సాధనాల రాజా, నాగిశెట్టి గంగారావు, వీరబాబు, కంద సోమరాజు, మేళం బాబి, కొనమంచిలి దుర్గాప్రసాద్, జనసైనికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జనసైనికుడి కుటుంబానికి అండగా జనసేన

శతఘ్ని న్యూస్: గోపాలపురం నియోజకవర్గం, గోపాలపురం మండలం, కరిచర్లగూడెం గ్రామ జనసైనికుడు రామకృష్ణ ఇటీవల ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు శనివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి.. కొంత మొత్తం ఆర్ధికసాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గోపాలపురం మండల అధ్యక్షులు పోల్నాటి రాజేంద్ర మాట్లాడుతూ.. మేము రామకృష్ణ కుటుంబానికి అండగా ఉంటామని.. వారి పిల్లలను చూసుకుంటాం అని బరోసానిచ్చారు. రామకృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ.. నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం మండల అధ్యక్షులు పోల్నాటి రాజేంద్ర, దొండపూడి గ్రామ అధ్యక్షులు ఎస్.కే. బద్రి, పోసిన గణపతి, బండారు లక్ష్మణ్, మున్నా, వంగా గోపి, కరిచెర్లగూడెం గ్రామ జనసైనికులు పాల్గొని రామకృష్ణకు నివాళులు అర్పించడం జరిగింది.



## వైసీపీ విధ్వంసం.. అక్రమ కట్టడాలు అంటూ పేదల ఇళ్లు కూల్చిన రెవెన్యూ అధికారులు..!

శతఘ్ని న్యూస్: తిరుపతి నగరంలోని రాయల్ నగర్ సమీపంలో.. బండారి కాలనీ దగ్గర గత నలభై సంవత్సరాలుగా నివాసం ఉంటున్న స్థానికులు టి. మునెమ్మ, ఆర్. నీల, ఆర్. మంజుల, ఎం. దనమ్మ నివాస గృహాలను అక్రమ కట్టడాలు అంటూ.. వై.ఎస్.ఆర్. సి.పి ప్రజా ప్రతినిధి మరియు కార్పొరేటర్ల ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు అతి క్రూరంగా.. ఈ నలుగురినీ అదుపు చేయడానికి యాభై మంది పోలీసులను తీసుకొని వచ్చి.. కనీసం నోటీసు ఇవ్వకుండా.. వస్తు సామాగ్రిని బయట తీసుకునే సమయం కూడా ఇవ్వకుండా.. జెసిపి మిషన్లతో పడగొట్టారు. దీనికి సాక్ష్యంగా.. ఫోటోలు జతచేయడం జరిగింది. ముఖ్యంగా ఈ నలుగురు జనసేన పార్టీకి సానుభూతిపరులు ఇది ఓర్వలేక వారు ఇంతటి దారుణానికి పాల్పడ్డారు.



# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

ఆదివారం, 22 మే 2022





## సుభద్ర పురం గ్రామ ఉపాధి కూలీలతో కరిమజ్జి మల్లీశ్వారావు భేటీ

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గంలో లావేరు మండలం సుభద్రాపురం గ్రామంలో సోసైటి బ్యాంకు మాజీ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు కరిమజ్జి మల్లీశ్వారావు మరియు జనసేన పార్టీ నాయకులు పోట్నూరు లక్ష్మునాయుడు శనివారం ప్రజలవద్దకు వెళ్లి.. వారిని నేరుగా పలకరిస్తూ.. ఘనంగా పవనన్న ప్రజాబాట చేపట్టారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యం అంటూ.. ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఆ పార్టీ నాయకులు చేపట్టిన పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా.. నేడు నియోజకవర్గంలో ప్రతి చెరువులో ఉన్న ప్రజలను కలవడం జరిగింది. ఇంటింటికి తిరిగే పవనన్న ప్రజాబాట ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించి 47 రోజులు పాటు సుదీర్ఘంగా ప్రజలు దగ్గరకు వెళ్లి పలు కుటుంబాలను పలుకరిస్తూ.. ముందుకు సాగడం జరిగింది.

ఈ సందర్భంగా కరిమజ్జి మల్లీశ్వారావు, పోట్నూరు లక్ష్మునాయుడు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలనే లక్ష్యంతో తాము ప్రారంభించిన పవనన్న ప్రజాబాటకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఒక్క ఛాన్స్ జగన్ కి ఇద్దాం అని ఓటేసిన వారెవరూ ఈ సారి వైసీపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా లేరన్నారు.

ఈ కార్యక్రమంలో సుభద్ర పురం గ్రామ పెద్దలు, మహిళలు ప్రజలు మరియు పంపురెడ్డి ఆదినారాయణ పాల్గొన్నారు.



## వైద్యులకు, వైద్యసిబ్బందికి సమయానికి జీతాలు చెల్లించండి..!: దారం అనిత డిమాండ్



శతఘ్ని న్యూస్: ప్రభుత్వాలు తమ వార్షిక ప్రణాళికలో గానీ, తమ అయిదేళ్ల పరిపాలనా కాలంలో గానీ ప్రాముఖ్యతను ఇచ్చే ప్రధాన అంశాలలో ఒకటి "ప్రజారోగ్యం". వివిధ వ్యాధులతో బాధపడే రోగులకు సౌకర్యాలు కల్పించడం, ఆయా వ్యాధులకు సంబంధించిన డాక్టర్స్, వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచడం ప్రభుత్వం యొక్క ప్రధాన కర్తవ్యం. దాంతోపాటు వైద్య పరీక్షలకి సంబంధించిన పరికరాలను, సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచాలి. పేదలు, సామాన్యులు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్తుంటారు. కాబట్టి అక్కడి సిబ్బందిని జాగ్రతగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై చాలా ఎక్కువగా ఉంది.

కానీ మన ఆంధ్రప్రదేశ్ లో మాత్రం వైద్య సిబ్బందిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. మెరుగైన వసతులు ఉండవు. రోగుల సంఖ్యకు తగ్గ సిబ్బంది లేకపోవడం వలన ఉన్నవారి మీద అధిక పని భారం పడి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇవి చాలవు అన్నట్లు ఇప్పుడు కొన్ని జిల్లాల్లో వైద్యులకు, వైద్యసిబ్బందికి మూడు నెలల నుంచి జీతాల్లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. విశాఖ, శ్రీకాకుళం, ప్రకాశం జిల్లాల్లో వైద్యులకు, పారా మెడికల్ సిబ్బందికి జీతాలు అందక ఆందోళన చేస్తున్నారు. వైద్య విధాన పరిషత్ లోని సుమారు 5,732 మంది రెగ్యులర్, 2,436 ఒప్పంద, 1,828 ఒప్పంద ఉద్యోగులకు ఎప్పుడు జీతాలు పడతాయో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. సరైన సమయానికి జీతాలు రాకపోతే ఎవరు మాత్రం నిబద్ధతతో పని చేస్తారు. దీనివల్ల పేదలు, సామాన్యుల ఆరోగ్యాల మీద ప్రభావం పడే అవకాశం ఉంది. జీతం అందక ఇబ్బందులుపడుతున్న ప్రకాశం జిల్లా డి.సి.హెచ్.ఎస్ చిన్నపిల్లల అధికారి ప్రభుత్వాన్ని నిలదీస్తున్న విడియో సామాజిక మాధ్యమాల్లో చూసి నాకు చాలా బాధ అనిపించింది.

ఆరోగ్యశాఖ మంత్రి గారూ.. దేశంలో మనది గొప్ప వైద్య విధానం అని మీడియా సాక్షిగా మీరు ప్రకటిస్తున్నారు. కానీ వాస్తవంలో వైద్యులకు, వైద్యసిబ్బందికి కనీసం నెల వారి జీతాలు సమయానికి ఇవ్వలేకపోతున్నారు. జీతాల్లేక ఇబ్బందులు పడుతున్న సిబ్బంది అవసరాలు తెలుసుకుని త్వరగా వారి జీతాలు విడుదల చేయాలి అని జనసేన పార్టీ తరపున జనసేన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత డిమాండ్ చేశారు.

## ఐదో రోజు పవనన్న ప్రజాబాటలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి

శతఘ్ని న్యూస్: నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి చేపట్టిన పవనన్న ప్రజాబాట ఐదో రోజుకు చేరింది. మైపాడు రోడ్డు మధురా నగర్ లో ప్రతి ఇంటికి వెళ్లిన కేతంరెడ్డి ప్రతి ఒక్కరి సమస్యలను సావధానంగా విన్నారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ పవనన్న ప్రజాబాటలో తనకు ఎదురైన సంఘటన ఎంతో బాధ కల్గించిందని అన్నారు. మధురా నగర్ లోని మొదటి వీధిలో ఉంటున్న ఓ వృద్ధురాలు వైసీపీ ప్రభుత్వం తన వృద్ధ్యాప్య పింఛన్ ఎత్తేసిందని, దీంతో బ్రతకడం కష్టంగా మారిందని వాపోయిందన్నారు. తన కొడుకు ఆటో కొనడానికి అప్పు కోసం ఆదాయ పన్ను దాఖలు చేసాడని, ఇప్పుడు పన్ను దాఖలు చేసారు అనే దాని ఆధారంగా తన రేషన్ కార్డు ఎత్తేశారని, పింఛన్ ఆగిపోయిందని, అండగా ఉండాల్సిన కొడుకు ఆర్థిక ఇబ్బందులతో తనను వదిలేసి వేరుగా పోయాడని, ఇప్పుడు ప్రభుత్వం కూడా పట్టించుకోవట్లేదని, తన రేషన్ కార్డులో తన కొడుకు కుటుంబ వివరాలను తొలగించి తనకు పింఛన్ పునరుద్ధరించాలని వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా వారు పట్టించుకోవట్లేదని భోరున విలపించిందన్నారు. గతంలో వయసును బట్టి వృద్ధులకు, స్థితిని బట్టి వితంతువులకు, వికలాంగులకు పింఛన్లు ఇచ్చేవారని, ఇప్పుడు రేషన్ కార్డు ఆధారంగా ఇస్తుంటే అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, ఏ ఇంటిలో ఎలాంటి పరిస్థితులు నెలకొని ఉంటాయో, ఎలాంటి ఇబ్బందులు ఉంటాయో ప్రభుత్వానికి ఎలా తెలుస్తుందని, అది వ్యక్తిగతమని, ప్రభుత్వం లబ్ధిదారులను తగ్గించుకోవడానికే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పడి పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి అయితే ఇలాంటి తుగ్లక్ పనులన్నింటికీ చరమగీతం పాడుతామని, లబ్ధిదారులందరికీ పింఛన్లు అందేలా చేస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ చిల్లకూరు మండలస్థాయి సమావేశం..

శతఘ్ని న్యూస్: గూడూరు: జనసేన పార్టీ కార్యకర్తలు, ప్రజల అభీష్టం మేరకు పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా మద్దతిచ్చే పార్టీలతోనే జనసేన పార్టీ పొత్తు ఉండేలా జనసేనాని నిర్ణయం తీసుకుంటారని.. జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ తెలిపారు. గూడూరు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం చిల్లకూరు మండలం పార్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తీగల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. జనసేన పార్టీకి రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతుందని, యువకులు మరియు మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జనసేన పార్టీలో సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు రావడం శుభ పరిణామమని అన్నారు. వివిధ పార్టీల మండల ద్వితీయ శ్రేణి నాయకులు జనసేనలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, జనసైనికులంతా అందరిని కలుపుకుపోతూ పని చేయాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గడపకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వారు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేయాలని కోరారు. కౌలు రైతు భరోసా యాత్ర ద్వారా జనసేన పార్టీ కౌలు రైతులకు చేస్తున్న సాయాన్ని ప్రజలకు తెలిసేలా పోస్టర్లు, స్టిక్కర్లు ద్వారా ప్రచారం చేయాలన్నారు. అనంతరం చిల్లకూరు మండల ఉపాధ్యక్షుడు జమాల్ భాషా మాట్లాడుతూ.. మండల కమిటీ నాయకులు ప్రజలకు అండగా ఉంటూ.. వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని, అలాగే పోలింగ్ బూత్ కమిటీలను ఏర్పాటు చేసి.. పవన్ కళ్యాణ్ గారిని సీఎం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు నిరంతరం పాటుపడాలని కోరారు. అనంతరం జనసేన పార్టీ వీర మాహిళలను సత్కరించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు సాయి స్వరూప్ చిల్లకూరు పార్టీ మండల కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు వెంకటేశ్వర్లు, వంశీ, దేవసేన, మనోజ్ కుమార్, మహేష్, వెంకయ్య, కార్తీక్ హరీష్, పరశురాం, మహేష్, ప్రభాకర్, సుమన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

